నమస్తే తెలంగాణ
హైదరాబాద్
హైదరాబాద్- మేడ్చల్
I | హైదరాబాద్, మంగళవారం 18 ఫిబ్రవరి 2025 | HYDERABAD

హెచ్ఎండీపీ భూమిలో ఆక్రమణల తొలగింపు

నమస్తే ఎఫెక్ట్

సిటీబ్యూరో: మియాపూర్ బస్సు బాడీ ఎదుట సర్వే నంబర్ 20,21ల్లో విలువైన హెచ్ఎండీఏకు సుమారు 2500 చదరపు స్థలం ఉంది. ఇందులో గుడిసెలను వేయించి, చిన్నపాటి వ్యాపారాలు కూడా నిర్వహిస్తున్నారు. ఈ స్థలం మియాపూర్-బొల్లారం రహదారిని అనుసరించి ఉండటంతో నెలకు భారీగానే కిరాయిలు కూడా వస్తున్నాయి. కిందిస్థాయి సెక్యూరిటీ సిబ్బంది ఒకరు ఈ తతంగాన్ని నడిపించడంతోపాటు సదరు విలువైన భూమిని ఓ మహిళ ద్వారా జీవో 59 కింద క్రమబద్ధీకరించుకునేందుకు ప్రయత్నించారు. ఈ నేపథ్యంలో 'నమస్తే తెలంగాణ' ఈ కబ్జా స్కెచ్ను 'హెచ్ఎండీఏ భూమికి ఎసరు' శీర్షికతో వెలుగులోకి తెచ్చింది. కథనంపై స్పందించిన అధికారులు సోమవారం గుడిసెలను కూల్చివేశారు. హెచ్ఎండీఏ డిప్యూటీ ఈవో దివ్య రెడ్డి ఆధ్వర్యంలో పోలీసుల సహకారంతో 15కుపైగా గుడిసెలను పూర్తిగా తొలగించారు. ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ భూమిని కాజేసేందుకు ప్రయత్నించిన కిందిస్థాయి సెక్యూరిటీ పై అంతర్గత విచారణ చేపట్టినట్లు విశ్వసనీయ సమాచారం. సదరు సెక్యూరిటీ గార్డ్ ప్రైవేట్గా వాహనం ఏర్పాటు చేసుకొని నిత్యం భూమిపై పర్యవేక్షణ చేపట్టి అక్రమార్కులకు అండగా నిలుస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.

ఎమ్మెల్యే ముఠా గోపాల్

కార్పొరేషన్ మాజీ చైర్మన్ మేడే రాజీవ్ సాగర్


కార్పొరేషన్ మాజీ చైర్మన్లు క్రిశాంక్, జగన్మోహన్రావు

సోమవారం తెలంగాణభవన్లో కేసీఆర్ పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్రావు, తలసానిశ్రీనివాస్యాదవ్, శ్రీనివాస్గౌడ్, ఎమ్మెల్సీలు మధుసూదనాచారి, రవీందర్రావు తదితరులు

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతున్న కార్పొరేషన్ మాజీ చైర్మన్ సతీశ్రెడ్డి, మాజీ మంత్రి మల్లారెడ్డి

ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్రెడ్డి, బీసీ కమిషన్ మాజీ సభ్యుడు కిశోర్

కార్పొరేషన్ మాజీ చైర్పర్సన్ రజనీ సాయిచంద్, ఎమ్మెల్సీ బండ ప్రకాశ్

ఎమ్మెల్యే వివేకానంద్, ఎమ్మెల్సీలు శంభిపూర్ రాజు, మహమూద్ అలీ

శతమానం భవతి..

గ్రేటర్ వ్యాప్తంగా ఘనంగా కేసీఆర్ బర్త్ డే వేడుకలు

అంబరాన్నంటిన సంబురాలు.. విస్తృతంగా సేవా కార్యక్రమాలు

సిటీబ్యూరో: బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టిన రోజు వేడుకలు గ్రేటర్ వ్యాప్తంగా సోమవారం పండుగ వాతావరణంలో ఘనంగా జరిగాయి. మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో తెలంగాణ భవన్లో గ్రేటర్ బీఆర్ఎస్ నేతలు కేసీఆర్ 71వ పుట్టిన రోజు సందర్భంగా 71 కిలోల భారీ కేక్ను పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్సీలు మధుసూదనాచారి, బండ ప్రకాశ్, మహమూద్ అలీ, మాజీ మంత్రులు హరీశ్రావు, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుతో కలిసి ఎమ్మెల్సీ నవీన్కుమార్ కూకట్పల్లి చిత్తారమ్మ దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నవీన్ కుమార్ మొక్కలు నాటారు. అనంతరం బోయిన్పల్లి ప్రాంతంలో పేద మహిళలకు చీరలు, జగద్గిరిగుట్ట ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. బాలానగర్లో కేక్ కటింగ్ చేసి వినాయకుని దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ వేడుకల్లో సీనియర్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్, బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి, వివేకానంద నగర్ రోజా రంగారావు పాల్గొన్నారు.గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని గౌడవెల్లి సాకేత్ భూసత్వలో మాజీ ఎంపీ సంతోష్కుమార్, మాజీ మంత్రి మల్లారెడ్డి మొక్కలు నాటారు. నాంపల్లి యూసుఫియాన్ దర్గాలో ఎమ్మెల్సీ మహమూద్ అలీ చాదర్ సమర్పించారు. అలాగే నగరంలోని అన్ని నియోజకవర్గాల్లోని డివిజన్లలో బీఆర్ఎస్ శ్రేణులు కేక్ల కటింగ్, పండ్ల పంపిణీ, రక్తదానం వంటి కార్యక్రమాలు నిర్వహించారు.

సైకోరియన్ కృషి ఓం అనాథాశ్రమంలో పిల్లలతో కలిసి కేక్ కట్ చేస్తున్న మాజీ ఎంపీ సంతోష్కుమార్, మాజీ మంత్రి మల్లారెడ్డి

వృక్షార్చన..

మేడ్చల్, ఫిబ్రవరి17(నమస్తే తెలంగాణ): గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని గౌడవెల్లి సాకేత్ భూసత్వలో మాజీ ఎంపీ సంతోష్కుమార్, మాజీ మంత్రి మల్లారెడ్డి మొక్కలు నాటారు. సైకోరియన్ కృషి ఓం అనాథ పిల్లల ఆశ్రమంలో పిల్లల సమక్షంలో మాజీ ఎంపీ సంతోష్కుమార్ కేక్ కట్ చేశారు. పిల్లలకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశారు. సంతోష్కుమార్ మల్లారెడ్డి వారితో కలిసి భోజనం చేశారు. కేసీఆర్ పుట్టిన రోజు సందర్భంగా సైకోరియన్ ఆశ్రమానికి రూ. 2 లక్షల విరాళం అందిస్తానని నిర్వాహకులకు సంతోష్కుమార్ తెలిపారు. కార్యక్రమంలో మాజీ మేయర్ కావ్య, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ మధుకర్రెడ్డి, మాజీ ఎంపీపీ పద్మ జగన్రెడ్డి, మేడ్చల్ మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు దయానంద్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

మీర్పేట ప్లే గ్రౌండ్లో మొక్కనాటిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

ఓల్డ్బోయిన్పల్లిలో చీరలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్కుమార్, కార్పొరేటర్ నర్సింహాయాదవ్

టోల్ ఫ్రీకి.. స్పందన కరువు

సిటీబ్యూరో: కుల గణనలో నమోదు కానీ వారి కోసం జీహెచ్ఎంసీ ప్రత్యేకంగా కాల్ సెంటర్ 040-21111111 ను ఏర్పాటు చేశారు. అయితే గడిచిన రెండు రోజులుగా టోల్ ఫ్రీ నంబరుకు ప్రజల నుంచి స్పందన కరువైంది.

షోకాజ్ నోటీసులు

సిటీబ్యూరో: ఎల్బీనగర్లోని మన్సురాబాద్లో కమర్షియల్ బిల్డింగ్ నిర్మాణ పనుల సెల్లార్ తవ్వకాల సందర్భంగా నిర్మాణదారులు ఎలాంటి రక్షణ చర్యలు చేపట్టని ఫలితంగా ముగ్గురు కూలీలు దుర్మరణం చెందడం, మరొకరు గాయాల పాలైన ఘటనపై జీహెచ్ఎంసీ యాక్షన్ మొదలు పెట్టింది. ఈ మేరకు టౌన్ప్లానింగ్ విభాగం అధికారులు సదరు నిర్మాణదారుడికి సోమవారం షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఘటనపై వారం రోజుల్లో వివరణ ఇవ్వకుంటే సదరు నిర్మాణ అనుమతిని రద్దు చేస్తామని అధికారులు నోటీసులో హెచ్చరించారు.

క్లినికల్ చట్టాలపై నేడు అవగాహన సదస్సు

సిటీబ్యూరో: క్లినికల్ చట్టాలు, దవాఖానలు, క్లినిక్లలో పాటించాల్సిన నియమాలు తదితర అంశాలపై మంగళవారం సికింద్రాబాద్లోని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ కార్యాలయంలో అవగాహన సదస్సు నిర్వహించనున్నారు. ఈమేరకు అన్ని ప్రైవేటు హాస్పిటల్స్, క్లినిక్ లు, అల్ట్రాసౌండ్ స్కానింగ్సెంటర్లు, డయాగ్నస్టిక్ సెంటర్లు, డెంటల్ క్లినిక్లు, ఆయుష్ క్లినిక్ల నిర్వాహకులు తప్పనిసరిగా హాజరవ్వాలని హైదరాబాద్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.వెంకటి ఆదేశాలు జారీ చేశారు.

అక్రమ నిర్మాణాలపై చర్యలేవీ?

సిటీబ్యూరో: అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం చేయవద్దని కమిషనర్ ఇలంబర్తి అన్నారు. సోమవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కమిషనర్ ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించి, సంబంధిత అధికారులకు తగిన సూచనలు చేశారు. టౌన్ ప్లానింగ్కు సంబంధించి అక్రమ నిర్మాణాలపై సర్కిళ్లలో వచ్చిన ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం జరగడంపై కమిషనర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధ్యతారాహిత్యంగా ప్రవర్తించడం సరికాదని, ఎవరి పనులు వారు బాధ్యతగా చేయాలన్నారు. అర్జీల స్వీకరణ కాగా, జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో 57 విన్నపాలు వచ్చాయి.

ఓర్వలేనితనం.. అధికార దుర్వినియోగం

బీఆర్ఎస్ నేతల ఆగ్రహం

సిటీబ్యూరో: తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా హైదరాబాద్ మహానగర పరిధిలో బీఆర్ఎస్ శ్రేణులతో పాటు అభిమానులు తమ సంతోషంకొద్దీ నగరంతో పాటు శివారు ప్రాంతాల్లోనూ ఫ్లెక్సీలు, బ్యానర్లు కట్టడంతో పాటు పోస్టర్లు వేసుకొని తమ సంబురాన్ని చాటుకున్నారు. కేసీఆర్ ఫ్లెక్సీలు, పోస్టర్లను చూసి ఓర్వలేక సీఎంవో నుంచి అధికార యంత్రాంగానికి ఆదేశాల జారీ అయ్యాయి. అన్నింటినీ తొలగించాలని హుకూం జారీ కావడంతో ఆదివారం అర్ధరాత్రి నుంచే జీహెచ్ఎంసీ అధికారులు వాటిని తొలగించడం మొదలుపెట్టారు. చాలాచోట్ల పక్కనే కాంగ్రెస్ నేతల ఫ్లెక్సీలు, బ్యానర్లు ఉన్నా వాటి జోలికి మాత్రం వెళ్లలేదు. ముఖ్యమంత్రిగా తెలంగాణ అభివృద్ధికి పాటుపడిన కేసీఆర్ పుట్టినరోజు తమ అభిమానాన్ని చాటుకుంటే అది కూడా జీర్ణించుకోలేకపోవడం... అందుకోసం అధికారాన్ని దుర్వినియోగం చేసి ఏకపక్షంగా కేసీఆర్ ఫ్లెక్సీలు, బ్యానర్లు మాత్రమే తొలగించడంపై పెద్ద ఎత్తున విమర్శలు వినిపిస్తున్నాయి.

చిక్కడపల్లి: బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ, బ్యానర్లను తొలగించడాన్ని నిరసిస్తూ ఆర్టీసీ క్రాస్ రోడ్ వద్ద సోమవారం బీఆర్ఎస్ నేతలు ధర్నాకు దిగారు. బీఆర్ఎస్ యువ నాయకుడు ముఠా జై సింహ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి సర్కార్ కేసీఆర్ ఫ్లెక్సీలు తొలగించినా.. ప్రజల గుండెల్లో కేసీఆర్ ఉన్నారన్నారు. అనంతరం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.

మేడ్చల్ రూరల్: మేడ్చల్ మండలంలోని గౌడవెల్లి గ్రామంలో వృక్షార్చన కార్యక్రమానికి సంబంధించి మాజీ ఎంపీ సంతోష్కుమార్, మాజీ మంత్రి మల్లారెడ్డికి స్వాగతం పలుకుతూ ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. అయితే వేడుకలు ముగించుకొని మాజీ ఎంపీ సంతోష్కుమార్, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి తిరిగి వెళ్లిన మరుక్షణమే గౌడవెల్లి చౌరస్తాలో ఉన్న ఫ్లెక్సీని మున్సిపల్ సిబ్బంది తీసివేస్తుండగా, బీఆర్ఎస్ నేతలు అడ్డు చెప్పారు. ఫ్లెక్సీలను తొలగించడం ఎంతవరకు సమంజమని ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే గుండ్ల పోచంపల్లి మున్సిపల్ పరిధిలో ఆదివారం రాత్రి నాలుగు ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. ఈ ఫ్లెక్సీలను సోమవారం ఉదయమే మున్సిపల్ సిబ్బంది తొలగించారు.

ప్రజల గుండెల్లోంచి తొలగించలేరు..

బడంగ్పేట: కేసీఆర్ ఫ్లెక్సీలను తొలగించినా..ప్రజల గుండెల్లో నుంచి తొలగించలేరని ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మీర్ పేట పరిధిలోని నూతనంగా ఏర్పాటు చేసిన ప్లే గ్రౌండ్, పెద్ద చెరువు, చందన చెరువు కట్టపైన కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా ఆమె మొక్కలు నాటారు.

మణికొండ: ఉద్యమ నేత కేసీఆర్ను ప్రజల గుండెల నుంచి తొలగించే దమ్ము ఎవరిక్కీ బీఆర్ఎస్ నేత కార్తిక్రెడ్డి అన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా సోమవారం కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను తొలగించడంపై ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు.

నార్సింగి ప్రధాన చౌరస్తా వద్ద కేసీఆర్ పుట్టిన రోజు సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీని తొలగిస్తున్న నార్సింగి మున్సిపల్ సిబ్బంది

ఫ్లెక్సీలు తొలగించడాన్ని నిరసిస్తూ..ఆర్టీసీ క్రాస్రోడ్ వద్ద ధర్నాకు దిగిన బీఆర్ఎస్ యువనేత ముఠా జై సింహ